సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 23 జూన్ 2024
పేజీలు : 8

# 24న ప్రజావాణి కార్యక్రమం

## మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్‌పిడిఓ దానియల్



డిండి,మేజర్‌న్యూస్; ఈ నేల 24 న సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలేక్టర్ ఆదేశానుసారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహింపబడునని ,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్‌పిడిఓ దానియల్ కోరారు. ఆయన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతు , ప్రజా సమస్యల పరిస్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమంలో మండల ప్రజల నుండి వివిద రకాల సమస్యలపై పిర్యాదులు స్వికరించబడునని , అందు వల్లా మండల ప్రజలు తమతమ సమస్యలను శాఖల వారికిగా దరకాస్తు చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 నుండి మద్యాహన్నం 2 గం॥ల వరకు మిగతా 4లో

రాజకీయాలకతీతంగా నల్గొండ జిల్లా

# అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలి

రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి






నల్గొండ జిల్లా బ్యూరోః శనివారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిషన్ భగీరథ వ్యవసాయం, విద్యుత్, విద్యుతేతర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చర్చించింది. కాగా జులై 4తో ప్రస్తుత జిల్లా పరిషత్తు కాలపరిమితి ముగియనున్నందున శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్యసమావేశానికి సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా సమావేశానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జిల్లా పరిషత్తు కార్యక్రమాలను, సమావేశాలను సజావుగా నిర్వహించడంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మిషన్ భగీరథపై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తగు నీరు వచ్చేలా చూడాలని, ఇందుకు మిషన్ ఇంజనీరింగ్ అధికారులు గ్రామాలలో తిరిగి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని, అవసరమైతే శాసనసభ్యుల నిధుల ద్వారా చిన్నచిన్న సమస్యలను అధిగమించాలని సూచించారు. వ్యవసాయంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ ఆగస్టు 15లోగా రాష్ట్రంలో సుమారు 31వే కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రైతుభరోసాపై సైతం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, 2 లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసింది గతంలో ఏ ప్రభుత్వం లేదని అన్నారు. విద్యుత్ పై జరిగిన చర్చ సందర్భంగా సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర వాటికోసం ఇదివరకే జిల్లాకు 11 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇటీవల మరో 7 కోట్ల రూపాయలు రానున్నాయని, ఎక్కడైన ట్రాన్స్‌ఫార్మర్లు, ఓవర్లోడు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే అడిషనల్ బడ్జెట్‌ను ప్రతిపాదించాలని విద్యుత్ ఎస్ఈని ఆదేశించగా, అదేవిధంగా విద్యుత్ అవసరమైన చోట సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేసే విధంగా విద్యుత్ అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఇరిగేషన్ అంశంపై మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడమే తమ ధ్యేయమని జిల్లాలో ఉన్న పంచాయతీ రోడ్లన్నింటిని అర్ అండ్ బి రోడ్డుగా మార్చడం జరిగిందని, అదేవిధంగా సబ్‌స్టేషన్లు, ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లింపులపై అధికారులు స్పష్టత నివ్వాలని అన్నారు. జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సాగునీటి ప్రాజెక్టుల మంత్రిగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు ఉన్నందున జిల్లాలో పెండింగ్లో ఉన్న గొట్టిముక్కల సింగరాజుపాలెం పెల్లిపాకులు రిజర్వాయర్లు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి రిజర్వాయర్లు, కెనాల్లను పూర్తిచేయడానికి చొరవ చూపాలని మంత్రిని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జిల్లాలో సరిపోయినన్ని ఎరువులు, విత్తనాలు ఉన్నాయని, అయితే ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సరైన విధంగా ముందే ప్రతిపాదనలు రూపొందించుకొని సమస్యలు లేకుండా చూసుకుంటే సరిపోతుందని తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నదని, అంతేకాక రైతు రుణమాఫీ, రైతు భరోసాతో సహా ఇతర హామిలన్నింటిని నెరవేర్చినందుకు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ తన నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శాలిగౌరారం తదితర మండలాలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవాలని, పంచాయతీరాజ్ రోడ్లు కొన్ని చోట్ల కంకర తేలి ఉన్నాయని వాటిని బాగు చేయాలని, జాతీయ రహదారి నుండి మిగతా 4లో

# డీసీఎంస్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరోఃనల్గొండ డిసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల వెంకటరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రి కోమటరెడ్డి వెంకట్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. డీసీఎంఎస్ అధికారులు, డీసీఎంఎస్ చైర్మన్లు ఎంపికైన బోళ్ల వెంకట్‌రెడ్డికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ చాంబర్ వరకు తీసుకెల్లి చైర్మన్ సీట్‌లో కూర్చుబెట్టి ఎంపికి పత్రాన్ని అందజేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. గత కొంతకాలంగా వైస్‌చైర్మన్‌గా ఉన్న దుర్గంపూడి నారాయణరెడ్డి చైర్మన్లు ఇంఛార్జీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డీసీఎంఎస్‌లో ఉన్న ఉన్న డైరక్టర్లందరూ ప్రస్తుతం కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న బోళ్ల వెంకట్‌రెడ్డిని చైర్మన్లగా ఎన్నుకోవడంతో ఆయన నూతన చైర్మన్‌గా నల్గొండ పట్టణంలోని డిసీఎంఎస్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు నూతనంగా ఎంపికైన చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రసుత్తం నల్గొండ డిసీఎంఎస్ పాలకవర్గంలో చైర్మన్ బొల్లా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా దుర్గంపూడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా గుడిపాటి సైదులు, ధనావత్ జయరాం, దొంగర వెంకటేశ్వర్లు, నెల్లూరు ఉషారాణి, ఎస్ అనురాధ, కొండ సరిత, కర్నాటి లింగయ్యలు ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిసిఓ కిరణ్ కుమార్ డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.



ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
న్యూరో | కార్డియో | ఆర్థో | గ్యాస్ట్రో | యూరాలజీ
గ్యాస్ట్రో క్యాంప్
20-05-2024 నుండి 30-06-2024 వరకు
మన ఐకాన్ హాస్పిటల్ నందు
అన్ని గ్యాస్ట్రో, జనరల్ సర్జరీలు ఉచితం
✕ మందులు, టెస్టుల ఖర్చు అదనం

డా॥ వై. శశీంద్ర
గ్యాస్ట్రో వైద్య నిపుణులు
ఆరోగ్యశ్రీ EHS సేవలు అందుబాటులో కలదు
గ్యాస్ట్రో ఓపి ఉచితం
ప్రభుత్వ ఆసుపత్రి వెనుక, ఆర్.టి.సి. కాలనీ, నల్లగొండ
Cell: 7842157372, 8367283674

# కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గచ్చిబౌలి సాయి ఐశ్వర్య కాలనీలో పర్యటించిన కార్పొరేటర్**





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలకు సత్వరమే చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని ఖాజాగూడ సాయి ఐశ్వర్య కాలనీలోస్థానికుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులు కలిసితో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వచ్చారు.కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోని, మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ ,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి, అశోక్ రాజు,రమణి రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్,ఈశ్వర్,శ్రీధర్, విజయ్, సతీష్ చంద్ర మురళి,అతుల్,మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ ,తిరుపతి సీనియర్ నాయకులు, సుధాకర్ రాజేష్,అరుణ్ కృష్ణ బన్నీ,కిశోరె ఈశ్వరయ్య,సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు,సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం సులోచన 'మాటల చెట్టు' కవిత్వం ఆవిష్కరణ

**'మనిషికి భరోసా ఇచ్చేది కవిత్వమే' : నందని సిధారెడ్డి**



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు గడ్డం సులోచన రచించిన 'మాటల చెట్టు' కవిత్వం పుస్తకం ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది.తెలంగాణసాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా.నందిని సిధారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం, కవి డా.ఉదారి నారాయణ,గాయకుడు వాకిటి రాంరెడ్డి పాల్గొన్నారు తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు సభను సమన్వయం చేసారు.ఈ సందర్భంగా డా.నందిని సిధారెడ్డి స్ఫూర్తివంతంగా ప్రసంగించారు. 'ఆత్మీయత మనలో ఉండాలి' అని కవుల మనసు నిండుగా ఉండాలని డా.నందిని సిధారెడ్డి అన్నారు. పిసినారి కవులు డబ్బులే కాదు ప్రేమను కూడా పంచరని ఆగ్రహం వ్యక్తం చేసారు.మనిషే మాటల చెట్టు అన్నారు.'ఏమీ ఆశించకుండా కాయలు,నీడలు,గాలి,వనరులసంపదనంతా చెట్టు ఇస్తుంది.నిస్వార్థమైన మనిషికూడా చెట్టే' -అని సిధారెడ్డి పేర్కొన్నారు. విలువలు,స్పందన, ప్రేమతో ఉండేవాడే మనిషి అని వీటన్నింటిని కలిపితే మనిషి మాటల చెట్టు అవుతాడ ని సిధారెడ్డి అన్నారు.మట్టివాసనకు మనిషి ఆరోగ్యాన్ని బాగు చేసే అవకాశం ఉందనే ఆరోగ్యసూత్రం వైద్యం నాడు ఉండేదన్నారు.'మన కణంకణంలోని మూల కణం మట్టేకదా' అని కవయిత్రి పేర్కొనడం బావుందన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాక తన కరీంనగర్ వెళ్ళి నేలకు సాష్టాంగ నమస్కారం చేయడం,పుట్టిన నేలకు మర్యాదచేయడం గొప్ప విషయమన్నారు. కవి మాటలు పంచే చెట్టు అని సిధారెడ్డి అన్నారు.నీళ్ళు,అన్నం, సుభాషితం మూడు రత్నాలు అని పెద్దలు పేర్కొన్నారని ,కవి విషాన్ని కూడా అమృతమయం చేసి మాటగా మారుస్తాడని అన్నారు. మనిషిని చెడ్డగొట్టే గుణం కవిత్వంలో ఉండదన్నారు. మంచి వైపు నడిపించేది, మేల్కొలిపేది కవిత్వమని అన్నారు.'డబ్బు' హత్యలవైపు హింసవైపు నడిపిస్తుందన్నారు.సాంకేతికతపై కంట్రోల్ ఉండాలన్నారు.గడ్డం సరోజిని- గడ్డం రంగారెడ్డి (కవయిత్రి తల్లిదండ్రులకు)ఈ కవిత్వాన్ని అంకితమిచ్చింది కవయిత్రి. సమాజం బాగుపడేందుకు రచయిత్రి కవిత్వం ఉపకరిస్తుందని డా.నాళేశ్వరం శంకరం పేర్కొన్నారు. కవయిత్రి గడ్డం సులోచన స్పందిస్తూ సమాజంలో ప్రేమ లోపించిందని ఆవేదన చెందారు. కవిత్వం ఇచ్చే గౌరవం గొప్పదన్నారు. కవయిత్రి భర్త కొమ్మిడి లక్ష్మీనారాయణరెడ్డి ,కవయిత్రి బంధువులు,ఆత్మీయులు,స్నేహితులు పెద్దసంఖ్యలో ఈ సభ లో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బాలాజీ నగర్ డివిజన్లో శనివారం బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. ముందుగా డివిజన్ పరిధిలోని జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ గృహాలను, బెడ్ రూమ్ ఇళ్ళను రమేష్ పరిశీలించారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉండడం సరైన రహదారి, విద్యుత్, తాగునీరు లేకపోవడం అపార్ట్మెంట్లో లిఫ్టు ఏర్పాటు చేయకపోవడపై రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. అన్ని మరమ్మత్తులు పూర్తిచేసి సౌకర్యాలు ఏర్పాటు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రమేష్ ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అసలైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం కేటాయింపులు చేయనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ మూడో ఫేస్ లో ఉన్న బతుకమ్మ కుంట పార్కును పరిశీలించారు. ఈ పార్కు స్థలంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న కొందరు వ్యక్తుల పై స్థానికులు ఫిర్యాదు చేయగా డిప్యూటీ కమిషనర్ రమేష్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే వాటిని తొలగించాల్సిందిగా ఆదేశించారు. పార్క్ లోని చెట్లను కొట్టి మూడు నెలలు అయినా వాటిని తొలగించ లేదంటూ స్థానికులు చెప్పడంతో బండి రమేష్ మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు పక్కనే ఉన్న మరో రెండు పార్కులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఏ బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, తూము వేణు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు రాఘవేంద్ర, అరవింద్ రెడ్డి, శివచౌదరి చున్ను పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఘనంగా సత్కరించిన సికింద్రాబాద్ ఫిషర్స్ సంఘం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అసెంబ్లీకి విచ్చేసిన సందర్భంగా సికింద్రాబాద్ ఫిషెర్స్ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముటా గణేష్ సికింద్రాబాద్ జిల్లా ఫిషరీస్ కన్వీనర్, నీలి శ్రీనివాస్, బంగారి ఆంజనేయులు, ఏంపటి భాస్కర్, కంటే నాగరాజు, రాజు, ఈ.బి. అశోక్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కు ద్వారా మెదడులో కణితుల తొలగింపు

- కామినేని ఆస్పత్రిలో రెండు రోజుల సదస్సు
- దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి హాజరైన ముఖ్యులు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సాధారణంగా మెదడులో వచ్చే కణితులను తొలగించాలంటే కపాలాన్ని పగలగొట్టి, పై నుంచి దాదాపు 10 సెంటీమీటర్ల మేర లోపలకు వెళ్లి.. అప్పుడు తీస్తారు. దీనివల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. దీన్ని అధిగమించడానికి ఇటీవలి కాలంలో ఎండోస్కోపిక్ స్కల్ బేస్ సర్జరీలు ప్రాచుర్యం పొందాయి. వీటి గురించి తెలుగు రాష్ట్రాల్లోని వైద్యులకు అవగాహన కల్పించేందుకు నగరంలోని కామినేని ఆస్పత్రిలో రెండు రోజుల పాటు ఒక కెడావరిక్ వర్క్ షాప్ నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలోని ఇందిరా ఆడిటోరియంలో జూన్ 22,23 తేదీల్లో నిర్వహించిన ఈ వర్క్షాప్ లో ప్రధానంగా న్యూరో ఎండోస్కోపీ సర్జరీల గురించి చర్చించారు. దేశవ్యాప్తంగా 120 మందికి పైగా వైద్యులు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఢిల్లీ, చండీగఢ్ పీజీఐలు, నిమ్హాన్స్ , ఎయిమ్స్ లాంటి ప్రఖ్యాత ఆస్పత్రుల నుంచి ప్రొఫెసర్లు హాజరయ్యారు. ఆపరేషన్ టేబుల్ మీద ఏం చేయాలి,దాన్ని ఎలా నేర్చుకోవాలన్న అంశాలు ఈ రెండురోజుల వర్క్షాప్లో వివరించారు. ప్రాథమిక స్థాయి సర్జరీల నుంచి అత్యున్నత స్థాయి వాటి వరకు ఎలా చేయాలో నిపుణులు చెప్పారు. జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థల నుంచి సీనియర్ ఫ్యాకల్టీ వచ్చి.. ముందుగా ఆడిటోరియంలో క్లాసులు చెప్పడంతో పాటు తర్వాత మృతదేహాల మీద ఈ సర్జరీలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. వీరితో పాటు ప్రపంచ ప్రఖ్యాత స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి స్కల్ బేస్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశానికి జూమ్ ద్వారా హాజరయ్యారు. వీరు నేర్పిన టెక్నిక్లను రెసిడెంట్లు, జూనియర్ వైద్యుల నుంచి మొదలుపెట్టి.. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాలు, పట్టణాల నుంచి వచ్చిన వైద్యులు కూడా నేర్చుకున్నారు. వచ్చినవారిలో ఎక్కువ మంది న్యూరోసర్జన్లు ఉండగా, సుమారు 10 మంది వరకు ఈఎన్టీ సర్జన్లు కూడా పాల్గొన్నారు. మెదడు మధ్యభాగంలో ఉండే కణితులను తొలగించాలంటే ముందుగా కపాలం పగలగొట్టి, లోపలకు వెళ్లి.. అక్కడున్న కణితిని తీయాలి. అదే ముక్కుద్వారా అయితే చాలా సులభంగానే కణితి ఉన్న ప్రాంతానికి చేరుకోవచ్చు. దానివల్ల 10 సెంటీమీటర్ల మెదడును పాడు చేయక్కర్లేదు. కేవలం 2 సెంటీమీటర్ల మేర మాత్రమే కట్ చేస్తే సరిపోతుంది. పిట్యుటరీ ట్యూమర్లు, స్కల్ బేస్ ట్యూమర్ల చికిత్సకు దీన్ని వాడుతారు. ఇలాంటి శస్త్రచికిత్సల కోసం ఒకప్పుడు అయితే బెంగళూరు నిమ్హాన్స్, లేదా ఢిల్లీ ఎయిమ్స్ లాంటి ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేది. అది అవసరం లేకుండా హైదరాబాద్లోనే చేయగలుగుతున్నాం. ఇకమీద ఇలాంటి సదస్సులలో పాల్గొన్న వైద్యులు 2టైర్ నగరాల్లో కూడా చేయగలరు, దానివల్ల పేషెంట్లకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించిన డాక్టర్ శిఘాకొల్లి రమేష్ తెలిపారు. కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఛైర్మన్గా డాక్టర్ ఎంఏ జలీల్, కోశాధికారిగా డాక్టర్ అరుముళ్ల శివసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానంగా కామినేని ఆస్పత్రి సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేని, లక్నో ఎస్జీపీజీఐ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ అవధేష్ జైస్వాల్, ముంబయి బాంబే హాస్పిటల్స్ ప్రొఫెసర్, హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రి ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ మానస్ పాణిగ్రాహి, త్రివేండ్రం ఎస్సీటీఐఎంఎస్టీలో అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్ నాయర్, విజయవాడఅను ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్లో కన్సల్టెంట్ న్యూరోసర్జన్, డాక్టర్ రమేష్ తీగల, చండీగఢ్ పీజీఐఎంఈఆర్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ ఎస్ఎస్ దండపాణి, హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రి హెచ్ఓడీ, డైరెక్టర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ సుబోధ్ రాజు పాల్గొన్నారు.

# మందకృష్ణ సొంత లాభం కోసం దళితులను విడదీసే చర్యలను మానుకోవాలి

## ▶▶ మందకృష్ణ మాదిగ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం ▶▶ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నేతలు వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సొంత లాభం కోసం ఎస్సీ వర్గీకరణ పేరిట మందకృష్ణ మాదిగ దళితులను విభజించి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా నష్టపరిచే చర్యలకు పూనుకుంటున్నాడని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ కే బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్ నాను, బిట్ల శ్రీనివాస్, దాసరి భాస్కర్, తాలూకా అనిల్, తిమ్మరాజు ,చంద్రశేఖర్ ,రమేష్ లతో కలిసి చైర్మన్ చెరుకు రామచందర్ మాట్లాడారు... ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా , మంద కృష్ణ మాదిగ , బిజెపి గౌరవించడం లేదని ఆవేదన చెందారు. రానున్న జులై ఏడున కవాతు నిర్వహణ పేరుతో దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్రలకు తెరలేపాడని చెప్పారు. దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలపై బిజెపి చేస్తున్న దాడులను మందకృష్ణ ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో బిజెపిని సపోర్టు చేసి దళితులకు తీవ్ర ద్రోహం చేశాడని ధ్వజమెత్తారు. దళితుల రిజర్వేషన్లను కాపాడుతున్న కాంగ్రెస్ వెంటే గత ఎన్నికల్లో దళితులు నిలిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాలలు మాత్రమే రాజకీయంగా ముందంజలో ఉన్నారు అనడం హాస్యాస్పదమన్నారు. వరంగల్లో దళితురాలైన కడియం కావ్య కు మాలలు సైతం వెంటనే నిలిచారనే విషయాన్ని మందకృష్ణ గుర్తించాలన్నారు. మాలలు గురించి మాట్లాడే అర్హత మందకృష్ణకు లేదని హెచ్చరించారు. బిజెపిని సపోర్ట్ చేస్తున్న మందకృష్ణ మాదిగల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్, పదవులు తెచ్చుకోవాలని కోరారు. ఇటీవల మాలలపై మందకృష్ణ మాదిగ చేస్తున్న వ్యాఖ్యలను మాల సంఘాల జేఏసీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శే రి లిం గం ప ల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లోని భాగ్యనగర్ కాలనీలో సమస్యలపై శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. భాగ్యనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలోని రహదారుల్లో ఫుట్ పాత్ లపై వెలసిన షాపుల వలన, రోడ్లపై అక్రమ పార్కింగ్ లతో పాదచారులు పడుతున్న ఇబ్బందులు, ఆటో డ్రైవర్ల ఆకృత్యాలు, జాతీయ రహదారి పైన జరిగే అసాంఘిక కార్యకలాపాలపై తగిన చర్యలు తీసుకోవాలని జగదీశ్వర్ గౌడ్ , కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు, ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ కాలనీవాసులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే సమస్యలని పరిష్కారమయ్యేవిధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, భానుప్రసాద్, రామరాజు, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణ విదేశీ విద్య బాధితుల పోస్ట్ కార్డ్ ఉద్యమం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాష్ట్ర తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య ప్రా%శీ%తీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ఆధ్వర్యములో దిల్సుఖ్నగర్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిచేర్ల నాగేశ్వర సిద్ధాంతి ప్రభుత్వానికి తెలిసే విధంగా పోస్ట్ కార్డ్స్ ఉద్యమాన్ని ప్రారంభించారు.ఆయన మట్లాడుతూ అన్నిసంఘల వాళ్ళు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి బ్రాహ్మణుడు ఒక పోస్ట్ కార్డు ను పంపించాలని అన్నారు. వక్కలంక శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్" లో వివేకానంద విదేశీ విద్యా పథకం ద్వారా సాంక్షన్ లెటర్స్ పొంది ఆరు నెలలైనా ఇంకా అమౌంట్ రిలిజ్ కాకపోవడంవల్ల వందలాది మంది అప్పులు చేసి విదేశాలకు ఉన్నత చదువులకు పంపిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని మరియు వ్యాపారాల నిమిత్తం బెస్ట్ స్కీంకి సాంక్షన్ చేసి నిధులను వెంటనే విడుదలకు ఆదేశాలు జారీ చేయలని వక్కలంక శ్రీనివాస్ రావు అన్నారు. త్వరలో హైదరాబాద్ లో అన్ని సంఘాల వారితో పోస్ట్ కార్డ్స్ ఉద్యమాన్ని మొదలపెడతామని అయన అన్నారు.మీ మీధ ఎంతో విశ్వాసంతో మిమ్మల్ని మా నాయకులు గా ఎన్నుకున్నాము, బ్రాహ్మణులు సమాజహితం కోరుకునేవారు అలాంటి పేధ బ్రాహ్మణులను మీరు ఆదుకుంటారని ఆశతో, ఈకార్యక్రమంలో స్త్రీ శక్తీ అనురాధ, నాగరాజ్,



అన్నంభోట్ల పవన్, రఘునందన్ పాలుగోన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE-Cum- III ADDL ASST SESSIONS JUDGE, RANGAREDDY DISTRICT AT: L.B. Nagar
OS No. 287 of 2024
BETWEEN:
Sri. PalarapuYadagiri Reddy & Others ...Plaintiffs
AND
1.All Concerned
2.The Tahasildar
SaroornagarMandal ... Defendants
NOTICE
Please take notice that above named Plaintiffs have filed the above Suit to declare the Plaintiffs as legal heirs-cum-successors of Late. Smt. P. Sunanda W/o. Sri. P. Yadagiri Reddy in respect of immovable properties in the Schedules below. Anybody who has objection/Claim in the above case can appear in the Court either in person or through the duly instructed Counsel to answer all the material questions on 31/07/2024 at 10.30 AM and are directed to produce the documents upon in support of their defence.
SCHEDULE "B" PROPERTY
All that the piece and parcel of the Open House bearing Plot No. 16,within Survey Nos. 1466, 1472, &1473, admeasuring 250 Sq. Yards equivalent 208.24 Sq. Meters , situated at Ward No. 6, Block No. 9, Milk Center Area, Padma Nagar Colony, Nalgonda Town, and Dist., under the Jurisdiction of Sub District Nalgonda and Registration District Nalgonda, bounded by:-North: Plot No. 15 South: Plot of Rukmini Reddy Vaidhyanadhan East: 24 Feet Wide Proposed RoadWest: Plot DasariSrivara Manga Andal
SCHEDULE "C" PROPERTY
All that the piece and parcel of the Open House bearing Plot No. 17,within Survey Nos. 1466, 1472, &1473, and in Ward No. 6, Block No. 2 inside the residential zone, comprising total area as per plan 388.90 Sq. Yards equivalent to 323.76 Sq. Meters, situated at, Arjalabai Area, Nalgonda Town, and Dist., within local limits of city municipality Nalgonda, Registration and Sub-District Nalgonda, bounded as follows:
North: Plot of Others South: 20' Wide Proposed Raod East: 24 Wide Proposed Road West: Plot of Miss. Lekha Raghupathi
SCHEDULE "D" PROPERTY
All that the piece and parcel of the Open House bearing Plot No. 28,within Survey Nos. 1466, 1472, &1473, and in Ward No. 6, Block No. 8 inside the residential zone, comprising total area as per plan 466.50 Sq. Yards equivalent to 386.79 Sq. Meters, situated at, Arjalabai Area, Nalgonda Town, and Dist., within local limits of city municipality Nalgonda, Registration and Sub-District Nalgonda, bounded as follows:North: Plot of D. Srivara Manga Andal South: 20' Wide Proposed Raod East:Plot of Rukmini Vaidya Nadam West:24' Wide Proposed Road
Take Notice that in case no objections are received on the said date, the case will be heard and determined in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- A. Bharath Kumar Reddy
Advocate
H.No. 10-2-7/A, Flat No. 202, Kedar Abode,A-C Guards, Hyderabad - 500 004, Ph: 9959391029

# ది వరల్డ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ - యానిమేషన్, ఫిల్మ్ మరియు గేమింగ్" అనే అంశంపై టి.హబ్లో సమావేశం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : తెలంగాణ వి.ఎఫ్.ఎక్స్ యానిమేషన్ మరియు గేమింగ్ అసోసియేషన్ మరియు సహకారంతో ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సేవలపై జాతీయ కమిటీ "ది వరల్డ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ - యానిమేషన్, ఫిల్మ్ మరియు గేమింగ్" అనే అంశంపై టి.హబ్ లో పూర్తిరోజు సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ నుండి యానిమేషన్, గేమింగ్ మరియు వి.ఎఫ్.ఎక్స్ మరియు సినిమాల ప్రచారం తో పాటు ప్రపంచ యానిమేషన్, గేమింగ్ మరియు వి.ఎఫ్.ఎక్స్ మరియు ఫిల్మ్లలో భారతదేశం మొదటి స్థానంలో ఉందనీ అన్నారు.అంతేకాకుండా తెలంగాణ నుండి హాలీవుడ్ అవుట్సోర్స్ చేసిన 3000 కి పైగా సినిమాలు చేశారని అన్నారు.సోనీ, కామ్కాస్ట్, నెట్ఫ్లిక్స్ మరియు వార్నర్బ్రోస్ డిస్కవరీ వంటి పెద్ద అవుట్సోర్సింగ్ కంపెనీలు భారతదేశంలో పెద్ద పెట్టుబడులను కలిగి ఉన్నాయని , ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అనేది ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి కీలకమైన ఛాంబర్ అని అన్నారు.యానిమేషన్, గేమింగ్, విఎఫ్ఎక్స్ మరియు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇండో-యుఎస్ వాణిజ్యం యొక్క భవిష్యత్తు గణనీయమైన వృద్ధి సామర్థ్యంతో ఆశాజనకంగా ఉందని ఐ. ఎ .సి. సి జాతీయ అధ్యక్షుడు పంకజ్ బోహ్రా అన్నారు. పెరుగుతున్న డిమాండ్ మరియు నిరంతర ఆవిష్కరణలు భారతదేశంలో ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రధాన కారకాలనీ అన్నారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఐ.టి.అండ్ సీ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణా ప్రభుత్వం జయేష్ రంజన్, సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వి.ఎఫ్.ఎక్స్, యానిమేషన్ మరియు గేమింగ్లకు తెలంగాణ ప్రధాన గమ్యస్థానమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఎకో సిస్టమ్స్లో స్టార్టప్లకు ఎంతగానో సహాయం చేస్తున్న ఈ రంగానికి ఎంటర్ప్రెన్యూర్షిప్ సెంటర్ అయిన ఇమేజ్ ఇంక్యుబేషన్ను ప్రారంభించిందని ఆయన తెలియజేశారు.

# పెండింగ్ డి.ఏ.ల విడుదలకు తగిన చొరవ తీసుకోవాలంటూ టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం నేతలు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావల్సిన పెండింగ్ డి.ఏ.ల విడుదల జేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాజకీయ జె.ఏ.సి. చైర్మన్ ప్రొ.కోదండరాంలను టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీలు మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అనంతరం వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు బకాయి పడిన డి.ఏ.లను విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రొ. కోదండరాంలు సానుకూలంగా స్పందించి,ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పెండింగ్ డి.ఏ.,ఐ.ఏ. విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టి.ఎన్.జి.ఓ. సంఘం పక్షాన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై



తగిన చర్యలు తీసుకోవాలని మారం జగదీశ్వర్,ఎస్.ఎం. హుస్సేనీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ముజీబ్,కోశాధికారి రామినేని శ్రీనివాస్రావు,ఉపాధ్యక్షులు ఎస్. ఉమాదేవి,గోవర్ధన్రెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు నుండి హైదరాబాద్కు బస్సులో ప్రయాణం చేస్తున్న సమయంలో మిర్యాలగూడెంలోని ఈదులగూడెం వద్ద భోజనానికి ఆగిన సమయంలో డాక్యుమెంట్ నెంబర్స్ 2656/1966, 2888/1966, 3077/1966, 3078/1966 అను నెంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ కలిగిన బ్యాగ్ పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్లో సంప్రదించండి.

VSSS ఈశ్వరి, భర్త. కృష్ణమోహన్,
సెల్ : 8985281713

### రాజకీయాలకతీతంగా నల్గొండ జిల్లా

# అభివృద్ధే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఇరుకులపాడు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, శాలిగౌరారం చెరువు కట్టను పటిష్టం చేసే పనులు చేపట్టాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలు ఇప్పించే విధంగా మంత్రి చొరవ చూపాలని, అలాగే విద్యుత్ లైన్ల మార్పుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి మాట్లాడుతూ న్యూవోల్టేజ్ సమస్యలు విద్యుత్ సమస్యలు అన్నింటిని సరైన విధంగా అంచనా వేసి వెంటనే వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు సంబంధించి మన ఊరు-మన బడిలో చేపట్టి మధ్యలో ఆగిపోయిన పనులను పూర్తిచేయాలని, ప్రతి పాఠశాలకు పారిశుద్యం, శుభ్రపరిచేందుకు సిబ్బందిని నియమించాలని విద్యుత్ బిల్లులు, శానిటేషన్‌కు స్కూల్ గ్రాంట్ మంజూరు చేయాలని, కేజీబివి సమర్ధవంతంగా పనిచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు జెడ్పిటిసిలు, ఎంపీపీలు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కాగా సమావేశానికి హాజరైన జెడ్పిటిసిలు ఎంపీపీలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటరెడ్డి వెంకట్‌రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు శాలువా, జ్ఞాపకాలతో సన్మానించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జెడ్పిసిఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు ఈ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.

## 24న ప్రజావాణి కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి...** మండల పరిషత్ కార్యలయంలో నిర్వహింపడునని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిదిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గోంటారని , పరిస్కరించే కార్యక్రమాలు వున్నచో తక్షణమే అక్కడే పరిస్కరింపబడునని , లేదా... పై అదికారుల సూచనల మేరకు తదుపరి పరిస్కరించబడునని తెలిపారు. ప్రజలు చేయు ధరకాస్తులో తమతమ వివరాలను పేర్లను ఆదార్ కార్డును వివరంగా ఇవ్వాలని ఆయన సూచించారు. పిర్యాదు ఇవ్వగానే తగిన రిసిప్ట్‌ను పోందాలని , నేరుగా ధరాకాస్తు దారులే పిర్యాయదును అందించాలని వేరేవారు ఇవ్వాడానికి వీలులేదని తెలిపారు. మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గోని తమతమ సమస్యలను పరిస్కరించుకోవాలని , అదికారులతో సహకరించాలని ఆయన కోరారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహిపబడునని తెలిపారు.

## సమన్వయంతో పని చేయాలి




మోత్కూర్ మేజర్ న్యూస్ః అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరిచండంలో ముందుండి ఇబ్బందులు రాకుండా చూడాలని జెడ్పిటిసి శారదా సంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రైతులకు ఇబ్బందుల రాకుండా అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొన్న నేరేడుగొమ్ము ఎంపీపీ బిక్కు నాయక్



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లాలో శనివారం జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో ఎంపీపీ వాంకునావత్ బిక్కు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలకు మిషన్ భగీరథ నీళ్లు వారంలో ఒకరోజు వస్తున్నాయని ప్రజలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అదేవిధంగా అధికారులు సానుకూలంగా స్పందించి ఆ యొక్క సమస్యను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా పోడు భూముల యొక్క సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ యొక్క ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం కాబట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలించిన పబ్లిక్ హెల్త్ ఈఈ





మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్బీఐ బ్యాంక్ వద్ద డ్రైనేజీ నిర్మాణం చేయు ప్రదేశాన్ని, ప్రధానో రోడ్డును శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ పై నుండి వచ్చే వరద నీరు చెరువులోకి వెళ్లే విధంగా డ్రైనేజీ నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి. శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఎఈ సురేష్, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి ఎక్కడ?

- ఆరు నెలలు అవుతున్నా మంత్రి లేడు
- నూతన విద్య సంవత్సరం ప్రారంభమైన మంత్రి లేడు
- బీజేపీ పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రి లేరని స్థానిక నేరేడుచర్ల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా రాష్ట్రానికి ఇంత వరకు విద్యాశాఖ మంత్రి లేరని ఆయన అన్నారు. ఢిల్లీ నుంచి ఆదేశాలు వస్తే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేస్తాడెమో రేవంత్‌రెడ్డి అని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యల కోసం, ఉపాధ్యాయుల సమస్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యాశాఖకి మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నర్సాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కి వినతి



రాజాపేట మేజర్ న్యూస్ః నర్సాపూర్ గ్రామానికి విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు శనివారం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని, గతంలోని నైట్ హాల్ట్ సికింద్రాబాద్ బస్సును కూడా పునరుద్ధరించాలని ఆయన కోరారు.

## రైతు రుణమాఫీ ప్రకటించడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముద్దిరెడ్డి నర్సిరెడ్డి**



మిర్యాలగూడ మేజర్ న్యూస్ః శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా చిత్రపటానికి కిసాన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికి 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, జెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌కి తెలంగాణ అధికారుల సంఘం శుభాకాంక్షలు



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సి. నారాయణ రెడ్డికి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షులు ఎండి ముజిబుద్దిన్, జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మంగ్యా నాయక్, సందీప్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ అమరేందర్ గౌడ్, ఎండి హనీఫ్, తదితరులు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### 24న అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి : చెల్లం పాండురంగారావు

మర్రిగూడ మేజర్ న్యూస్ః అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని ప్రజానాట్య జిల్లా అధ్యక్షుడు చెల్లం పాండురంగారావు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజులు సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతానాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న జరిగే ధర్నాలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ స్వర్ణగిరి దేవాలయంలో అంగరంగ వైభవంగా భూ వరహస్వామి కళ్యాణం మహోత్సవం



యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధిఃభువనగిరి పట్టణ సమీపంలోని ప్రముఖ యాదా్ర ది తిరుమల తిరుపతి దేవస్దానం శ్రీ స్వర్ణగిరి క్షేత్రంలో వరహస్వామి జయంతిని పురష్కరించుకుని శనివారం ఉదయం భూ వరహ స్వామి వారికి ఆలయ ప్రదాన ఆర్చకులు శ్రావణ్ కుమార్ శర్మ 108 కళాశాలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం భూ వరహస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంనకు ముఖ్య అతిధులుగా ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ,మురళీ కృష్ణ దంపతులతో పాటు మరికొంత మంది భక్తులు పాల్గోన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య కన్యాధానం తంతు, జీలకర్ర, బెల్లం, మాంగల్య ధారణ వంటి మహత్తర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమము పూర్వ వైధిక ఆచారాలను పాటిస్తూ కళ్యాణ మహోత్సవం జరిగినది.కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామి వారి తీర్ద ప్రసాదాలను భక్తులకు అందజేసారు.అనంతరం నిత్యాన్నదాన సత్రంలో సుమారు వెయ్యి మందికి స్వామి వారి ప్రసాదం వితరణ చేసారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.



## ఉప్పలమ్మ దేవాలయంలో చెత్త చెదారంను శుబ్రం చేయిస్తున్న కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి మేజర్ న్యూస్ః భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో ఉన్న ఉప్పలమ్మ దేవాలయ పండుగ సందర్బంగా వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి మున్సిపాల్ జెసిబితో దేవాలయ ప్రాంగణంలోని కంప చెట్లను,చెత్త చెదారంను దగ్గరుండి శుబ్రం చేయించినారు.ఈ సందర్బంగా కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాటలాడుతు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ ఉప్పలమ్మ దేవాలయంను శుబ్రం చేయిస్తున్నానని తెల్పారు.భక్తులు అమ్మ వారి దర్శనం చేసుకుని సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.ఈ కార్యక్రమములో 21వ వార్డు కౌన్సిలర్ దాజయ్ కుమార్,సానటరీ ఇన్స్పెక్టర్ రజిత,మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పాలరైతులకు పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలి-మాటూరి బాలరాజు




భువనగిరి మేజర్న్యూస్ఃజిల్లాలోని విజయ్ డైరి పాలరైతులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని కోరుతు రైతు సంఘం ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం భువనగిరి పట్టణంలోని విజయ్ డైరి కార్యలయంలోని డీడీ కార్యలయం వద్ద దర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమమునకు జిల్లా ప్రదాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ పాల్గోన్ని మాటలాడుతు జిల్లాలోని వెలాదిమంది పాడి రైతులు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చేల్లించాలని కోరారు.బిల్లులు రాక పోషణ రష్టంగా మారినదని తెల్పారు.పశువుల దాన విపరితంగా ధరలు పెరిగినాయని తెల్పారు.అప్పులు చేసి పశు పోషణ చేస్తున్నామని తెల్పారు.పాలే జీవన వృత్తిగా జీవిస్తున్న పాడి రైతు బిల్లులు రాక పిల్ల చదువులు కష్టంగా మారినదని తెల్పారు.సహకార పాడిపరిశ్రమను నమ్ముకుని జీవనం గడుపుతున్న పాడిరైతులకు 15 రోజుల కోకసారి బిల్లు చెల్లించాలని కోరారు.పాల రైతులకు ప్రతి లీటర్కు రూ॥5లు ఇన్సెంటివ్ బకాయలను విడుదల చేయాలని అన్నారు.డెయిరి ఫామ్ యాజమానులకు ఉచిత కరెంట్ ఇవ్వాలని,పాడి పశువులకు ఉచిత ఇన్సూరెన్స్ పధకం అందించాలని,గడ్డి కట్టర్ మీషన్లు,పాలు పిండె మీషన్లు ,పశువుల దానలో 50శాతం సబ్సిడితో ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో బస్వాపురం పాల ఉత్పత్తిదారుల చైర్మన్ కోయగూర మల్లిఖార్జున్,నమాత్ పాల ఉత్పత్తిదారుల చైర్మన్ ఎల్లంల వెంకటేశం,నరాల చంద్రయ్య,పాండు,రాసాల రాజు,భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## "దీన్ దయాల్ జీ" ఫౌండేషన్ ఆద్వర్యంలో అర్ధిక సహాయం-ఈదులకంటి కరుణాకర్



భువనగిరి మేజర్న్యూస్ఃభువనగిరి పరిదిలోని రాయగిరి గ్రామములో శ్రీరామ్ లలిత అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఈదులకంటి కరుణాకర్ ఆద్వర్యంలో పరామార్శించి వారి కుటుంబానికి దీన దయాల్ జీ ఫౌండేషన్ సహకారంతో రూ॥5వేలను అందించారు.ఈ కార్యక్రమములో బిజెపి పార్టి కార్యకర్త నల్లమాస వెంకటేశ్వర్లు,దీన్ దయాల్ జీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉడుత భాస్కర్ ,బెజ్జంకి రామకృష్ణరెడ్డి,ఫౌండేషన్ ప్రదాన కార్యదర్శి గాయపాక పృధ్వీరాజ్,మెడబోయిన ప్రభాకర్,ఎరువుల శివ,తుమ్మల నాగేష్ పాల్గోన్నారు.

## ఎన్.టి.ఎ సంస్దను రద్దు చేయాలి-ఆర్.ఎల్ మూర్తి




భువనగిరి మేజర్న్యూస్ఃనీటి పరీక్షను రద్దు చేసి మరల నీర్వహించి,ఎన్.టి.ఎ సంస్దను రద్దు చేయాలని,నీటః,నెట్ అభ్యర్దులకు న్యాయం జరగక పోతే కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి,బండి సంజయ్ స్పందించక పోతే బిజెపి కార్యలయాలను ముట్టడిస్తామని ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్ మూర్తి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా ఎస్.ఎఫ్.ఐ .జిల్లా కమీటి ఆద్వర్యంలో చెపట్టిన భారి ర్యాలీ సందర్బంగా ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మూర్తి పాల్గోని మాటలాడుతు కేంద్ర ప్రభుత్వం స్పందించక కుండ ఎవరైతే గ్రెస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి వారికి మళ్ళి రీ-ఎగ్జామ్ నిర్వహంచడం అంటే నీటి ఎగ్జామ్లె అదకతవకలను పక్కదారి పట్టించే ప్రయత్నంను చేస్తున్నారని ఆరోపించారు.దీని వలన నీట్ ర్యాంక్లు తారుమారు అయ్యే అవకాశం కలదని అన్నారు.ఎన్టిఎ ఎకపక్షంగా వ్యవహరిస్తున్నదని,పరీక్ష కంటే ముందే బీహర్లో 13 మందిని ఆరెస్టు చేయడం,హరియానలో కూడ ఒకే నెంబరు కల్గిన 8 మంది విద్యార్దులకు టాప్ ర్యాంక్లు రావడం,రాజస్దాన్,గుజరాత్లో కూడ ఇలాంటి లీకేజిలు రావడం అనేక అంశాలు ముందు వచ్చాయి అని అన్నారు.విటిని విచారించ కుండ కేవలం గ్రేస్ మార్కులు వచ్చిన రద్దు చేసి రి-ఎగ్జామ్ పెట్టడడం అంటే నీట్లో అవకతవకలను పక్కకు పెట్టడడమే.కేవలం బిజెపి పాలిత ప్రాంతాలలోనే నీట్ ర్యాంక్లు రావడం,పేపర్ లీకేజీలు కావడం అరోపణలు ఉన్నాయని అన్నారు.లీకేజీ భాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు,రాష్ట్ర కమీటి సభ్యులు కుక్కట్ల శివాని,ఈర్ల రాహుల్,ఉదయ్,ధరావత్ జగన్,భవ్య, నేహల్,వరుణ్, విద్యార్దులు పాల్గోన్నారు.

## చౌటుప్పల్లో అనుమతులు లేని పలు ప్రైవేట్ ఆసుపత్రులు సీజ్



భువనగిరి మేజర్న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా వైద్యధికారి ఆదేశాను సారం జిల్లాలోని చౌటుప్పల్ పట్టణంలో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ నడుస్తున్న పలు ప్రైవేట్ ఆసుపత్రులను శనివారం జిల్లా వైద్యాదికారి డాక్టర్ పాపారావు ఆదేశాను సారం జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యశోధ,డాక్టర్ సుమన్ కళ్యాణ్,ఎంవో కాటమరాజు అకస్మీకంగా తనిఖీలు నిర్వహించి సీజ్ చేసారు.ఈ సందర్బంగా చౌటుప్పల్ పట్టణంలో ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం సాయిరాం ఎముకల ఆసుపత్రి,ప్రియాంక ఎముకల ఆసుపత్రి,సంజీవిని ఫిజీయోధెరపి ఆసుపత్రిఆర్షమోలల ఆసుపత్రిలను సీజ్ చేసారు.ఈ సందర్బంగా డాక్టర్లు మాటలాడుతు అర్హతలేని ఆసుపత్రులను నడపరాదని,అర్హత లేపి వారు డాక్టర్లుగా చెలామని అవుతే,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెల్పారు.ప్రజల జీవితాలతో ఆటలాడుకోవద్దు అని తెల్పారు.మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రజలు పోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెల్పారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలసిన యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్



భువనగిరి మేజర్న్యూస్ఃఇటివల కేంద్ర మంత్రి వర్గంలో తెలంగాణకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు మంత్రి కిషన్ రెడ్డిని యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ ఆద్వర్యంలో అయన నివాసంలో కలసి జిల్లా బిజెపి పక్షాన శూభాకాంక్షలు తెల్పారు.ఈ సందర్బంగా కిషన్రెడ్డి మాటలాడుతు యాదాద్రి జిల్లాలో బిజెపిని బలోపేతం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య,జిల్లా ప్రదన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,ఉట్కూరి ఆశోక్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్,భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,వెంకన్న,ఆకుతోట రామకష్ణ,పబ్బ సాయిరాం,జంగిటి ఉపేందర్, నరేందర్రెడ్డి పాల్గోన్నారు.

# వైఈఏ యాప్‌ను విడుదల చేసిన యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని యువ పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించటంతో పాటుగా తగిన మద్దతు అందించటం కోసం రూపొందించిన విప్లవాత్మక మొబైల్ అప్లికేషన్ వైఈఏ యాప్‌ను యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్ (వైఈఏ ) ప్రారంభించింది . ఈరోజు జరిగిన ఒక భారీ వేడుకలో గౌరవనీయమైన ముఖ్య అతిథి, ఓయో వ్యవస్థాపకుడు %ఒ% గ్రూప్ సీఈఓ అయిన రితేష్ అగర్వాల్ అధికారికంగా వైఈఏ యాప్‌ని ప్రారంభించారు. చక్కటి కార్యక్రమంతో వచ్చిన వైఈఏ హైదరాబాద్‌ను ఎందరికో స్ఫూర్తిని నింపిన దూరదృష్టి గల పారిశ్రామికవేత్త శ్రీ అగర్వాల్ అభినందించారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో సాంకేతిక ఆవిష్కరణల పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు. వైఈఏ యాప్ యువ పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన విభిన్న అంశాలతో కూడిన సమగ్ర సూట్‌ను అందిస్తుంది, ఇది తోటి వ్యవస్థాపకులు, సలహాదారులు, పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్కింగ్ అవకాశాలను కలిగి ఉంటుంది. కథనాలు, వీడియోలు మరియు ఇ-పుస్తకాల యొక్క విస్తృతమైన నిఘంటువు ను వినియోగించుకునే అవకాశంను అందిస్తుంది. వ్యవస్థాపకత, వ్యాపార నిర్వహణ మరియు పరిశ్రమ పోకడలపై వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వం మరియు మద్దతు కోసం అనుభవజ్ఞులైన మెంటార్‌లతో వినియోగదారులను కనెక్ట్ చేస్తుంది, అత్యాధునిక యాప్ ఔత్సాహిక వ్యాపార నాయకులు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి మరియు అభివృద్ధి చెందడానికి ఒక డైనమిక్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా వైఈఏ ప్రెసిడెంట్ , శివప్రా క్రేన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆశిష్ కపూర్ మాట్లాడుతూ, “హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న యువ పారిశ్రామికవేత్తలకు తోడ్పడటానికి ఉద్దేశించిన విప్లవాత్మక ఉపకరణం వైఈఏ యాప్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. నిరంతర మద్దతుతో మరియు ఆవిష్కరణలను పెంపొందించడం ద్వారా వ్యవస్థాపక సంఘాన్ని శక్తివంతం చేయడమే వైఈఏ హైదరాబాద్ వద్ద మా లక్ష్యం. దాని విస్తృతమైన వనరులతో కూడిన లైబ్రరీ, నెట్‌వర్కింగ్ అవకాశాలు మరియు అనుభవజ్ఞులైన వ్యాపారవేత్తల నుండి మార్గదర్శకత్వంతో, వైఈఏ యాప్ ఔత్సాహిక వ్యాపార యజమానులు మరియు విజయానికి అవసరమైన సాధనాల మధ్య జ్ఞాన అంతరాన్ని మూసివేయడంలో సహాయపడుతుంది. ఈ చారిత్రాత్మక సందర్భంలో రితేష్ అగర్వాల్ పాల్గొనడంతోపాటు ఔత్సాహిక వ్యాపార యజమానులకు అందించిన ప్రోత్సాహం మరియు మద్దతు కోసం మేము అభినందిస్తున్నాము. హైదరాబాద్‌లో ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతను పెంపొందించడం లో మా నిబద్ధతకు ఈ యాప్ నిదర్శనం” అని అన్నారు.

# కేంద్రం మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఓబీసీ నేత కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి బిజెపి సెంట్రల్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఘనస్వాగతం పలికారు. పూల బోకేను అందజేసి శాలువతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు . సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. రెండవసారి మంత్రిగా నగర కార్యాలయానికి రావడం తమ అందరికీ గర్వకారణం అన్నారు. 2029 లో కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. తన నాయకత్వంలో రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు బిజెపి గెలుచుకోవడం గొప్ప చరిత్రగా నిలిచిపోతుందని కొనియాడారు కేంద్ర మంత్రిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలని కేశబోయిన శ్రీధర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు..

# ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సభ రామ్ నగర్ చౌరస్తాలో ఘనంగా జరిగింది. తెలంగాణ జన సమితి ముషీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత జయశంకర్ కె దక్కిందని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాలను తెలంగాణ సమాజానికి మరింత చేరువ చేసేందుకు తెలంగాణ జన సమితి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడాలని జయశంకర్ సార్ చూపిన బాటలో తెలంగాణ సమాజం పనిచేయాలని నరసయ్య కోరారు. జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ జన సమితి నగర ఉపాధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,ఆడిట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ,రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు పులిపాటి సుధాకర్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్, నగర కోశాధికారి సురేష్ నాయకులు పవన్, నర్సింగ్ ముదిరాజ్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాట్య మయూరి నాట్య మయూరి జాతీయ అవార్డు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కళా రాధకులు ఇండియన్ డైమాండ్ జాతీయ పురస్కారాల ప్రధానం త్యాగరాయ గానసభలో జరిగింది. మ్యూజిక్ డాన్స్ గురువు అపర్ణ అతిధిగా హాజరయారు. నృత్యం చేసిన బాలలను అవార్డు గ్రహీటలను అభినందించారు. అవర్ణకు ఇపురస్కారాలను సంస్థ ప్రధానం చేసింది. అమృతవర్షిణి పరిమళ సంస్థలు ఈ కార్య క్రమాన్ని నిర్వహించాయి.

# అంతర్జాతీయ యోగ దినోత్సవము జరుపుకున్న మెడికవర్ ఉమన్ చైల్డ్ హాస్పిటల్స్,

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. యోగా అనేక శారీరక మానసిక ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది భారతదేశంలో ప్రారంభమైన పాత పద్ధతి. ఈ యోగాభ్యాసంలో శ్వాస, భంగిమలు ధ్యానం లేదా ధ్యాన యోగం వంటి మానసిక వ్యాయామాలు వంటి అనేక శారీరక వ్యాయామాలు ఉంటాయి. ఇది జీవితంలో సమతుల్యతను తెస్తుంది. ఒకరు ఆధ్యాత్మికంగా ఎదగవచ్చు శరీరాన్ని కొత్తగా పునరుజ్జీవింపజేస్తుంది. ఒత్తిడి,ఆందోళన,నిరాశ, భయం అనేక ఇతర ఆరోగ్య రుగ్మతలను తగ్గించడంలో యోగా సహాయపడుతుంది. మనిషిగా,మన శరీరం మనస్సు ఆరోగ్యంగా ఫిట్‌గా ఉండటమే మన ప్రాథమిక లక్ష్యం. మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు మానసికంగా చాలా బలంగా ఉంటారు వారికి బలమైన సంకల్ప శక్తి కూడా ఉంటుంది. వారు సానుకూలంగా ఉంటారు చుట్టూ సానుకూలతను వ్యాప్తి చేస్తారు. జీవితంలో కూడా క్లారిటీ వస్తుంది. అనంతరం పీడియాట్రిషన్ డాక్టర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ,యోగాను వెలకట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్ర దాయం గా పేర్కొన్నారు. ఇది శరీరం, మనస్సునుఒక్కటిగా చేసి ఆలోచనలను, చర్యలను నియంత్రిస్తుంది. వ్యక్తిలో నిగ్ర హాన్ని పెంచి మనిషి, ప్రకృతి మధ్య సామ రస్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఆరోగ్యం, శ్రేయస్సుకు సంపూర్ణ విధానం యోగా. ఇది ఓ వ్యాయామం కాదు, కానీ వ్యక్తిలోని ఐక్యతా భావాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఊబకాయాన్ని



అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయని అన్నారు. డయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ యోగా చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయి లను అదుపులో పెట్టుకోవచ్చు. యోగా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య ఉద్దేశం. యోగా శారీరక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అదే సమయంలో మానసిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మనస్సులో ఒత్తిడి లేకుండా చేస్తుంది. రోజంతా చురుకుగా ఉంచుతుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ నిర్మల రెడ్డి ఇతర వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.

# వృద్ధాప్యం ఇబ్బందులపై నవల...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః అల్లూరి గౌరీలక్ష్మి రచించిన 'మలిసంజ కెంజాయ'నవల ఆవిష్కరణసభ రవీంద్రభారతిలో నిర్వహించారు. రచయిత్రి డా.సి.భవాని, రచయిత సయ్యద్‌సలీం, హైమా భార్గవ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరస్వతి కరవది, నండూరి సుందరానాగమణి,చెంగల్వల కామేశ్వరి, వాసా మీనాక్షి, జ్యోతి వలభోజు లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. వృద్ధుల సమస్యలపై రచయిత్రి ఈ నవల రాసారు. పురుషులకు కలిగే ఆదరణ, మహిళలకు రావడంలేదని, వంటరి వృద్ధ మహిళల పరిస్థితి మరింత దారుణమని రచయిత్రి పేర్కొన్నారు. 2యేళ్ళు ఆన్‌లైన్ మ్యాగ్జైన్ లో వచ్చిన ఈ నవలకు వచ్చిన ఆదరణకు స్పందించి పుస్తకంగా తీసుకువచ్చిన్నట్లు రచయిత్రి తెలిపారు.

## 'కవిత'కు మంచి జరగాలని సత్యనారాయణ వ్రతం : రాంప్రతాప్ రాయ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 'కవిత' అన్ని సమస్యల నుండి బైటికి రావాలని,మంచి జరగాలని కోరుతూ ,బెయిల్ రావాలని కోరుతూ శ్రీకృష్ణమందిరం ట్రస్టు ఆధ్వర్యంలో నడిచే అయ్యప్ప మందిరంలో సత్యనారాయణ వ్రతం చేయించారు సమజాసేవకుడు రాంప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్‌కాయస్థ.ప్రతి పౌర్ణమకి మాజీ సీఎం కేసీఆర్ కు శుభాలు కలగాలని గత 10యేళ్ళుగా పూజలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేసీఆర్,కవిత, యశ్వంత్‌సిన్హా-లపై ఈసారి పూజలు, యజ్ఞం, సత్యనారాయణ వ్రతం చేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు రాంప్రతాప్ రాయ్‌శ్రీవాత్సవ్. ఈమేరకు ముషీరాబాద్‌లో తన కార్యాలయంలో ఆయన ఈ వివరాలను తెలిపారు.

# 'నాట్యమయూరి' రాగరంజని...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః పరిమళ ఫౌండేషన్, అమృతవర్షిణి సేవాసంస్థ ఈవెంట్‌ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'నృత్యకళారాధన యువజన ఉత్సవాలు-2024' త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.శ్రీయువభారతి సాహిత్యసాంస్కృతిక కళాసమితి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.'నాట్యమయూరి' జాతీయ పురస్కారాలు 2024-ప్రదానం చేసారు. 'కళారాధకులు'ఇండియన్ డైమండ్ జాతీయ పురస్కారం ప్రదానం చేసారు. రాగాఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ నృత్యగురువు 'రాగరంజని' ఈ నాట్యమయూరి, కళారాధకులు డైమండ్ జాతీయ పురస్కారాలు అందుకున్నారు.తనకు ఇది 87వ పురస్కారమని రాగరంజని తెలిపారు.తన నాట్యప్రతిభను, గాన ప్రతిభను,సేవా ఆశావాదాన్ని చూసి పురస్కారాన్నిఅందించిన శ్రీ అమృతవర్షిణి అకాడమీకి రాగరంజని కృతజ్ఞతలు తెలిపారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రమత్రి కిషన్ రెడ్డిని కలిసి భగవత్ గీతను ఇచ్చిన అడ్వకేట్ సురేంధర్ (ఆర్‌ఎస్‌ఎస్).

## ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాన రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో రైతులకు రూ॥రెండు లక్షల రుణమాఫీని ,కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ ప్రక్రియను రాష్ట్ర క్యాబినేట్‌లో అమోదం పోందడంతో భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ పాలాభిషేకం కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోని ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేం నిర్వహించి మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వ ఇచ్చిన ఎన్నికల హమీని తూచ తప్పకుండ అమలు చేస్తుందని,అందులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియను కూడ క్యాబినేట్ సమావేశంలో అమోదం పొందడం జరిగినదని,గత బీఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేయలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతున్నదని అన్నారు. ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను అన్నింటిని అమలు చేయడానికి కాంగ్రేస్ ప్రభుత్వం కార్యచరణ చూపుతుందని తెల్పారు. ఈ పాలాభిషేకంలో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,బెండ శ్రీకాంత్,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,కుక్కదూవు సోమయ్య,భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,భువనగిరి మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డికౌన్సిలర్ ఈరపాక నరసింహ,యువజన కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,తదితరులు పాల్గోన్నారు.

# ఏకకాలంలో రైతు రుణమాఫీ హర్షణీయం



బీబీనగర్,మేజర్,న్యూస్ః రైతు రుణమాఫీపై కేబినెట్‌లో మంత్రి మండలి నిర్ణయం తీసుకోని 2లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏకకాలంలో రుణమాఫీ చేసింది కాంగ్రెస్సేనని రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబడి ఉందని అన్నారు. మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. రైతులను రాజు చేయాలనే సంకల్పం కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని అందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ఇది ప్రజా పాలన,ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పని చే స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్,నాయకులు మనోహర్,బెండె ప్రవీన్,రొడ్డ శ్రీనివాస్,సోమ గోపాల్,సోమ ముత్యాలు,నారగొని మహేష్ గౌడ్,కాసుల సత్యనారాయణ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి మోయిన్,గౌరవ అధ్యక్షులు రఘునందన్ గౌడ్,తుమ్మల నరసింహ రెడ్డి,ఎలుగల నరేందర్,రాగిరి శ్యామ్ గౌడ్,మంగ అశోక్, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి,కాసుల వెంకటేష్ గౌడ్,యూత్ నాయకులు పొట్ట శరత్,పంజాల సదానంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణం



వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర అలివేలుమంగ పద్మావతి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ హోమం ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద పండితులచే స్వామివారి కళ్యాణం అంగరంగవైభవంగా వాయిద్యాలతో జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి ఆలివేలుమంగ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సుదర్శన్ నాగయ్య కొత్త రామచంద్రం రవీందర్ అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శనలో కిట్స్ విద్యార్థినులకు ప్రథమ స్థానం



కోదాడ, మేజర్ న్యూస్ : కూచిపూడి నృత్య ప్రదర్శనలో కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు ప్రథమ స్థానం లభించింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దేంద్ర ఆరోధాన ఉత్సవం నిర్వహించారు. కిట్స్ విద్యార్థినులు టి సాయి పల్లవి, ఏ పూజిత, ఎం అనురాధ, ప్రియ, ప్రిన్సి హరిత, నిహారికలు తమ ప్రదర్శనతో అవార్డు సొంతం చేసుకున్నారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, ప్రిన్సిపాల్ గాంధీ, పోతుగంటి నాగేశ్వరరావు, సీహెచ్ నాగార్జునరావు, కృష్ణారావు, డ్యాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావులు అభినందించారు.

## జర్నలిస్ట్ ఉపేందర్‌కు మాతృ వియోగం
## ఎలక్ట్రానిక్ మీడియా ఆర్థిక సాయం



కోదాడ, మేజర్ న్యూస్ : కాపుగల్లు గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ ఉపేందర్ గౌడ్ మాతృమూర్తిఇటీవల మృతి చెందారు. టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 11 వేల ఆర్థిక సాయం అందజేశారు. మరికంటి లక్ష్మణ్, గంధం వెంకటనారాయణ, తోటపల్లి నాగరాజు, నజీర్, చీమ శేఖర్, పవన్ కుమార్, సైదులు, శ్రీహరి, రామారావు, నజీర్, శ్రీనివాస్, అంజి, వీరబాబు పాల్గొన్నారు.

## 24న అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి



చండూర్ మేజర్ న్యూస్ః అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు దొటి వెంకన్న యాదవ్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు పిలుపు ఇచ్చారు.

గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజులు సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతానాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న జరిగే ధర్నాలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.సునీత, బి.కె దారి, జగదీశ్వరి, మంగమ్మ, పద్మా, జ్యోతి, సత్తమ్మ, తారక రమణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.